వంట గ్యాస్‌పై
రూ.100
తగ్గింపు › 7



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



రాజ్యసభకు
సుధామూర్తి
నామినేట్ చేసిన
రాష్ట్రపతి › 7

శనివారం
SATURDAY
9.3.2024

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 14
Pages: 14

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 254 ‖ వెల (Price) రూ.6.50

చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 6-25. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి సాయంత్రం 6-18 వరకు. నక్షత్రం: ధనిష్ఠ ఉదయం 7-54 వరకు, తదుపరి శతభిషం తెల్లవారుజామున 4-55 వరకు. వర్జ్యం: పగలు 2-14 నుంచి పగలు 3-38 వరకు. రాహుకాలం: ఉదయం 9-28 నుంచి ఉదయం 10-57 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-29 నుంచి ఉదయం 7-17 వరకు. అమృతకాలం: రాత్రి 10-37 నుంచి రాత్రి 12-01 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బేగంపేట బ్రీఫింగ్!

# గురుశిష్యుల రహస్య భేటీ!

## బేగంపేట ఎయిర్‌పోర్టులో కలుసుకున్న బాబు, రేవంత్

### ఇద్దరి మధ్య 2 గంటలపాటు చర్చ

- గురువారం మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 వరకు భేటీ
- ఇద్దరి మంతనాల ఫొటోలు బయటకు రాకుండా జాగ్రత్తలు
- ఆ తర్వాత ప్రత్యేక విమానాల్లో వేర్వేరుగా ఢిల్లీకి పయనం
- కమలంతో పొత్తుకు వెళ్తూ కాంగ్రెస్ సీఎంతో బాబు చర్చలు
- బీజేపీ పెద్దల ప్రోద్బలంతోనే సమావేశమని అనుమానాలు



వేర్వేరు పార్టీల్లో ఉన్నా ఇద్దరిదీ ఒకే గట్టు.. ఒకే గుట్టు..! రాష్ట్రాలు, రాజకీయ వేదికలు వేరైనా.. ఇద్దరిదీ ఒకే జట్టు! చంద్రబాబు గురువైతే.. రేవంత్ శిష్యుడు!.. ఇద్దరిదీ బలమైన బంధం! పచ్చి తెలంగాణ వ్యతిరేకి అయిన బాబు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రహస్యంగా సమావేశమవడం రాజకీయవర్గాల్లో కలకలం రేపుతున్నది. గురువారం వేర్వేరుగా ఢిల్లీకి వెళ్తూ.. వారిద్దరూ బేగంపేట విమానాశ్రయంలో భేటీ అయ్యారు. బీజేపీతో పొత్తులోకి దిగిన టీడీపీ అధినేత, ఇటీవల మోదీతో సఖ్యత నెరుపుతున్న కాంగ్రెస్ సీఎం.. ఇద్దరి కలయిక తెలంగాణ సమాజంలో కొత్త అనుమానాలను రేకెత్తిస్తున్నది.

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): గురుశిష్యులుగా చెప్పుకొనే మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రహస్యంగా భేటీ అయినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ ఇద్దరు నేతలు గురువారం బేగంపేట విమానాశ్రయంలో రహస్యంగా కలుసుకున్నట్టు పలు వెబ్‌సైట్లు వార్తలు ప్రచురించాయి. ఏపీలో త్వరలో లోక్‌సభతోపాటే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీతో పొత్తు విషయమై చర్చించేందుకు చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరగా.. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీని పెద్దన్న అని, బీజేపీ నేతృత్వంలోని గుజరాత్‌లో పాలన అద్భుతమని పొగిడిన రేవంత్‌రెడ్డి తన గురువుతో చాటుమాటుగా భేటీ కావడం అందరి దృష్టిని ఆకర్షించింది. బీజేపీతో జతకట్టడానికి వెళుతున్న నాయకుడితో ఓ కాంగ్రెస్ ముఖ్యమంత్రి › 2వ పేజీలో

## బీజేపీతో టీడీపీ పొత్తు

### ఆరేండ్ల తరువాత జతకట్టిన బాబు

- ఏపీలో కూటమిగా పోటీచేయనున్న టీడీపీ, జన సేన, బీజేపీ
- పవన్‌కల్యాణ్ సమక్షంలో బీజేపీ నేతలతో చంద్రబాబు చర్చలు
- సీట్ల సర్దుబాటుపై నేడు ప్రకటన.. అచ్చెన్నాయుడు వెల్లడి › 2

## ‘అవిశ్వాస’ స్నేహబంధం

- బహిరంగంగానే కాంగ్రెస్-బీజేపీ చెట్టపట్టాల్
- మున్సిపాలిటీల్లో సంయుక్త అవిశ్వాసాలు
- కలిసి కుర్చీలు పంచుకుంటున్న నేతలు › 2





సిద్దిపేట జిల్లా నారాయణరావుపేటలోని మోటర్ వైండింగ్ షాప్‌లో శుక్రవారం మోటర్ల రిపేరు కోసం వచ్చిన రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## కరెంట్ సక్కగ రాక..

మోటర్ల రిపేరుకు వచ్చిన రైతుల ఆవేదన

# కాలిపోతున్నయ్!


- ఎప్పుడొస్తదో తెలవని కరెంటుతో ఆగమైతున్నం
- లోవోల్టేజీకి మోటర్లు మళ్లా మళ్లా కాల్తున్నయ్
- ఒక్కసారి రిపేరుకు 10వేల దాకా కర్సవుతున్నది
- కేసీఆర్ టైమ్‌లో నీళ్లకు, కరెంటుకు రంది లేకుండె
- ఇప్పుడు ఎక్కడికక్కడ పంటలు ఎండుతున్నయ్
- బోనస్ లేకపాయే.. ఉన్న రైతుబంధూ రాకపాయే
- సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట రైతుల ఆవేదన
- మోటర్ వైండింగ్ షాపు దగ్గర పలకరించిన హరీశ్
- కాంగ్రెస్ వచ్చినంక గిరాకీ పెరిగిందన్న యజమాని

నారాయణరావుపేట, సిద్దిపేట, మార్చి 8: ‘ఈ పంట నడువంగనే ఇప్పటికే రెండు, మూడు సార్లు మోటర్లు కాలినయ్. దాన్ని రిపేర్‌కు తీసుకచ్చుడు, తీస్కపోవుడు, రిపేర్‌కు కలిసి రూ.15 వేల దాకా ఖర్చు అయితున్నది. తాపతాపకు కరెంటు పోతున్నది. త్రిప్పుల కరెంటుతో తిప్పలయితున్నది. సాయంత్రం 5 గంటలకు పోయి, రాత్రి 11 గంటలకు వస్తున్నది. నీళ్లకు కూడా గోస అయితున్నది. పంటలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నయ్. కేసీఆర్ సార్ ఉన్నప్పుడు నీళ్లకు, కరెంటుకు టెన్షనే లేకుండే. ఇప్పుడు రైతుబంధు కూడా వస్తలే. కాంగ్రెస్ వచ్చినంక రూ.15 వేలు › 2వ పేజీలో



## కరెంటు కాటుకు మరో రైతు మృతి

- ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజ్ వైర్ వేస్తుండగా ఘటన
- సిరిసిల్ల జిల్లా కొండాపూర్‌లో విషాదం › 2






## కేటీఆర్‌కు ఐఐటీ మద్రాస్ ఆహ్వానం

- ఈ-సమ్మిట్‌కు రావాల్సిందిగా లేఖ
- ఆంత్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశానిర్దేశం చేయాలని వినతి › 5



## ధాటిగా ఎండలు.. రికార్డు బద్ధలు

- ఎల్-నినో ప్రభావం.. మార్చిలోనే తీవ్రత
- అమెరికా క్లైమేట్ ప్రెడిక్షన్ సెంటర్ వెల్లడి
- 4 డిగ్రీలు పెరిగిన గరిష్ఠ ఉష్ణోగ్రత › 10

## ఎన్నికలప్పుడే రాజకీయం

- తర్వాత అభివృద్ధిపైనే మా దృష్టి
- పేద, మధ్య తరగతి ప్రజల కోసం మెట్రో రైలు రెండో దశ
- 55 కిలోమీటర్ల మేర మూసీని అభివృద్ధి చేస్తాం
- చంచల్‌గూడ జైలును తరలించి విద్యాసంస్థల ఏర్పాటు
- పాతబస్తీ మెట్రో శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 8 (నమస్తే తెలంగాణ)/చాంద్రాయణగుట్ట: ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు అని, మిగతా సమయంలో అభివృద్ధిపైనే దృష్టి సారిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా చేసేందుకు ఎంతోమంది కృషి చేశారని, ఆ ప్రతిష్ఠను కొనసాగించాల్సిన › 5వ పేజీలో

## నలుగురికి కాంగ్రెస్ టికెట్లు


- లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- జానారెడ్డి కుమారుడు రఘువీర్‌కు టికెట్
- మహబూబ్‌నగర్ నుంచి వంశీచంద్ రెడ్డి
- సునీతా మహేందర్‌రెడ్డికి ఎదురుచూపులే › 2



## శ్రీశైలం డ్యామ్ భద్రతకు పెనుముప్పు!

- స్పిల్ వే దిగువన పెరుగుతున్న ప్లంజ్‌పూల్ గొయ్యి
- ఫౌండేషన్ గ్యాలరీలో పనిచేయని డ్రైయిన్ సిస్టమ్
- రెండుసార్లు హెచ్చరించిన ఎన్‌డీఎస్‌ఏ బృందం
- మరమ్మతులు చేయాలన్న ఏబీ పాండ్యా కమిటీ
- డ్యామ్ నిర్వహణను గాలికొదిలేసిన ఏపీ సర్కార్
- నాగార్జునసాగర్ భద్రతనూ ప్రశ్నార్థకం చేసిన వైనం

బహుళార్థక సాధక ప్రాజెక్టుగా మారిన శ్రీశైలం డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉన్నది. స్పిల్ వే నుంచి భారీ వరద ప్రవాహం కారణంగా 40 మీటర్ల లోతులో ప్లంజ్‌పూల్ గొయ్యి ఏర్పడింది. ఇది మరింత లోతుకు, ఆనకట్ట పునాది వైపునకు విస్తరిస్తున్నది. అంతేకాదు ఫౌండేషన్ గ్యాలరీ వద్ద కొన్ని డ్రైనేజీ రంధ్రాలు పనిచేయక ఆనకట్టపై ఒత్తిడిని పెంచుతున్నది. ఫలితంగా ఆనకట్ట స్థిరత్వం ప్రమాదకరంగా మారింది. మరమ్మతులు చేపట్టాలని ఈ డ్యామ్ పరిస్థితిని పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ రెండుసార్లు నివేదికలు ఇచ్చినా ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. › 10



## ‘గురుకుల’ పీడీ జాబితాలో అనర్హులు!

నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ఇద్దరి ఎంపిక › 2

- పలువురు కోర్టుకెక్కడంతో తొలగించినట్టు ట్రిబ్ ప్రకటన
- అయినా పకడ్బందీగా చేపట్టామంటూ బుకాయింపు
- జాబితాలోకి అనర్హులు ఎలా వచ్చారని అభ్యర్థుల ప్రశ్న
- ఇతర పోస్టుల్లోనూ అవకతవకలున్నాయంటూ ఆరోపణలు